విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 02, నవంబర్ 2022

హంద్రీ-నీవా నీటి విడుదల కోసం రోడ్లు దిగ్బంధనం

విశాలాంధ్ర-ఉరవకొండ: హంద్రీ-నీవా కాలువ కు తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరుతూ మంగళవారం సిపిఐ, సిపిఎం, తెలుగుదేశం పార్టీ నాయకులు తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు రోడ్లను దిగ్బంధనము చేసి నిరసన తెలిపారు. వజ్రకరూరు మండలం రాగులపాడు హంద్రీనీవా ప్రధాన కాలువ వద్ద రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీల నాయకులు మాట్లాడుతూ అర్ధాంతరంగా నీటిని నిలుపుదల చేయడం వల్ల వేలాది ఎకరాల్లో రైతులు సాగు చేసిన పంటలు తీవ్రంగా నష్టపోతున్నారని, నీరు అందక పంటలు ఎండి పోతుండడం వల్ల రైతులలో భయాందోళనలు నెలకొన్నాయన్నారు. ప్రభుత్వము తక్షణమే స్పందించి రైతులు నష్టపోకుండా నీటిని విడుదల చేయాలని పేర్కొన్నారు. ఆందోళన చేస్తున్న పార్టీల నాయకులను రైతులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్, సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి వన్నూరు సాహెబ్, టిడిపి మండల కన్వీనర్ వెంకటేశులు వీరితోపాటు ఆ పార్టీల యొక్క నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి దిగ్బంధనం..... హంద్రీనీవా ప్రధాన కాలువకు నీటిని విడుదల చేసి రైతుల సాగు చేసిన పంటలను కాపాడాలని కోరుతూ ఉరవకొండ మండలం చిన్న ముష్టూరు సమీపంలో హంద్రీనీవా ప్రధాన కాలువ వద్ద బళ్లారి -అనంతపురం జాతీయ రహదారిని తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులు దిగ్బంధించారు. పెద్ద ఎత్తున రహదారిని దిగ్బంధించి

ఆందోళన చేస్తుండగా అక్కడికి చేరుకున్న ఉరవకొండ సిఐ హరినాథ్, ఎస్సై వెంకట స్వాములు ఆందోళన విరమించాలని కోరారు. ఆందోళన కారులు మాత్రం నీటిని విడుదల చేసేంతవరకు కూడా తమ ఆందోళన కొనసాగిస్తామని భీష్మించుకు కూర్చున్నారు. ఉదయం కాలువకు నీటిని విడుదల చేశారని ఉరవకొండ డిప్యూటీ తాహసిల్దార్ గురుప్రసాద్ రైతులకు హామీ ఇచ్చినప్పటికీ రైతులు పట్టించుకోకపోవడంతో టిడిపి నాయకులను రైతులను పోలీసులు బలవంతంగా అరెస్టులు చేశారు.

ముందుంది బంగారు భవిష్యత్

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: ఆవిర్భావం నుంచి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం బంగారు భవిష్యత్తు దిశగా వడివడిగా అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలుతో జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశాలు పొందుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బాగా చదివించుకుని చక్కటి భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తున్నారన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో నిర్వహించిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. రెవెన్యూ భవన్ వద్ద జాతీయ జెండాకు వందనం చేసిన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. కార్యక్రమంలో ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, శాసన మండలి విప్ వెన్నపూస గోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామి రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ మీసాల రంగన్న, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, ఏడీసీసీ చైర్ పర్సన్ లిఖిత మరియు ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు

పంట కోత ప్రయోగాలు నిర్వహణ

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని మాలాపురం గ్రామంలో మంగళవారం బి.రామాంజినేయులు రైతు పొలంలో పంటకోత ప్రయోగాలు భాగంగా ప్రత్తి పంటలో లతీఫ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ మరియు స్టాటిస్టిక్స్, వారి పర్యేక్షణలో పంటకోత ప్రయోగాలు నిర్వహించటం జరిగింది. మాలాపురం గ్రామ సర్పంచ్, రాజస్వామి ఏఈఓ రాఘవేంద్ర ,ఏఎస్ఓ పర్వతప్ప వీఆర్ఓ పెద్దయ్య గారు,విపిఏ యోగానంద, తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-యాడికి : పెద్దవడుగురు మండల పరిధిలోని మేడమేకలపల్లిలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆదుకో

వాలని సిపిఐ నాయకులు మంగళవారం డిమాండ్ చేసారు. మేడమేక లపల్లి కి చెందిన రైతు హనుమంతరావు భార్య సావిత్రి, కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి,మండల కార్యదర్శి వెంకట రాముడు యాదవ్ డిమాండ్ చేశారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-తాడిపత్రి: పెద్ద పప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళ వారం ఆశా డే సందర్భంగా ఆశ వర్కర్ల కు సీజన్ వ్యాధులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మండల వైద్యాధి కారి డాక్టర్ ఎ. కళ్యాణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశవర్కర్లు విధులు బాధ్యతా యుతంగా నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భారతి హెల్త్ సూపర్వైజర్లు చిన్న కంభయ్య, లక్ష్మి కుమారి నాగ రత్నాలు ఆరోగ్య కార్యకర్తలు సుధాకర్, శరత్, పాల్గొన్నారు.

పేదలకు ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలంలోని కోట్టలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెల్పమడగు గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో డాక్టర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పలువురు కి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. అలాగే అసాంక్రమిత వ్యాధులు ,బిపి,సుగర్, గర్భవతులు, బాలింతలు, వృద్దులకు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయటం జరిగింది. ఈకార్యక్రమంలో 104 డాక్టర్ చైతన్య ఎంల్ హెచ్పి రోషిణి హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సూపర్వైజర్ నాగశంకర్, ఆశా కార్యకర్తలు నాగమ్మ, మహాలక్ష్మి పాల్గొన్నారు.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: వైయస్ఆర్ ఫ్యామిలి ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బొల్లనగుడ్డం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బొమ్మనహాళ్ వైద్యాధికారి శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో వైయస్ఆర్ ఫ్యామిలి ఫిజిషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణిలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. వృద్దులకు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సూపర్వైజర్ యుగంధర్, రుక్మిణీ, బార్గవి, ఎఎన్ఎం అరుణకుమారీ, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలి

విశాలాంధ్ర- రాప్తాడు: ప్రసవాలు, ఆరోగ్య పరీక్ష సేవలు వందశాతం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేలా మరింత కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి విశ్వనాథయ్య సూచించారు. రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే సమావేశం నిర్వహించారు. డీఎంహెచ్ఓ హాజరై మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సేవలు గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకే కాకుండా సామాజిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో తోడ్పడుతున్నాయన్నారు. డీఐఓ డాక్టర్ యుగంధర్, ఏడీఎంహెచ్ఓ సుజాత, డాక్టర్లు శ్రావణి, శివకృష్ణ, సూపర్వైజర్లు అరుణ, లక్ష్మీనరసమ్మ, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు కట్టలేకనే హంద్రీనీవా నీటిని ఆపేశారు

కర్నూలు అనంతపురం జిల్లాల్లో ఎండిపోతున్న 2 లక్షల ఎకరాలు

వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: అక్టోబర్ 20 న అర్ధాంతరంగా హద్రీనివా నీటిని ఆపివేయడంతో కర్నూలు అనంతపురం జిల్లాల్లో సుమారు 2 లక్షల ఎకరాల పంట పొలాలకు నీరు అందక ఎండుదశకు చేరుతున్నాయని వెంటనే నీటిని విడుదల చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ సంయుక్తంగా డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళ వారం ఏపి రైతు సంఘం అధ్వర్యంలో హంద్రీ నీవా సుజల స్రవంతి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జగదీష్ తోపాటు జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంధ్బంగా జగదీష్ మాట్లాడుతూ ఆయకట్టు రైతులు లక్షల రూపాయలు ఖర్చు చేసి పత్తి, మిరప తదితర పంటలు సాగు చేసుకుంటున్న తరుణంలో హంద్రీ నీవా నీరు అందక ఆందోళన పడుతున్నారని విచారం వ్యక్తంచేశారు. వచ్చే ఏడాది మార్చి నెల వరకు సరఫరా కావాల్సిన హంద్రీ నీవా నీటిని రాష్ట్ర ప్రభుత్వం కరెంటు బిల్లులు కట్టలేక ఈ ఏడాది అక్టోబర్ లోనే ఆపివేసిందని ఎద్దేవా చేశారు. రైతులకు అన్నివిధాలా ఉపయోగపడే హంద్రీ నీవా ప్రాజెక్టు విద్యుత్ బకాయిలు 12 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చెల్లించడం లేదని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. హంద్రీ నీవా నీటిని ఎందుకు ఆపేశారంటూ సంబంధిత అధికారులను నిలదీస్తే అధికార పార్టీ ఎమ్మెల్యే లే నీటి సరఫరా నిలిపివేయమన్నారంటూ సమాధానం చెప్పడం సిగ్గుచేటన్నారు. హంద్రీ నీవా కాలువకు ఇరువైపులా లక్షల ఎకరాల భూమిని రైతులు సాగు చేసుకుంటున్నారని ఏనాడు ప్రజా ప్రతినిధులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదని విమర్శించారు. లక్షలు ఖర్చు చేసి హంద్రీ నీవా కు ఇరువైపులా 10 నుండి 20 కిలోమీటర్ల మేర పైపు లైన్లు వేసుకొని మోటర్లతో నీటిని ఉపయోగించుకుంటున్న సమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు నీరు నిలిపి వేయమని హుకుం జారీ చేయడంతో రైతుల పొట్టలు కొట్టినట్లేనని తూర్పారబట్టారు. వైసీపీ ప్రభుత్వానికీ రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని హంద్రీ నీవా నీటిని నిలిపి వేయడంతో తేటతెల్లమైందని దుయ్యబట్టారు. తూతూ మంత్రంగా ప్రాజెక్టులో ఒకటీ రెండు పంపులతో నీటిని విడుదల చేస్తే ఆమోదించే ప్రసక్తే లేదని అన్ని పంపుల ద్వారా నీటి విడదల జరగాల్సిందే నన్నారు. కోట్ల రూపాయల ఖర్చుతో హంద్రీ నీవా ప్రాజెక్టు రైతుల కోసమే నిర్మించి భారీ మోటర్లు బిగించారని వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల మమేకంతో ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ హంద్రీ నీవా సుజల స్రవంతి పథకం రాయలసీమ ఇతర ప్రాంతాల్లో సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరందించే బృహత్తర మైన ప్రాజెక్టన్నారు.అనంతపురం జిల్లాలోనే 3 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే పథకమన్నారు. ప్రస్తుతం హంద్రీ నీవా నీటిని నిలిపి వేయడంతో జిల్లాలోని ఉరవకొండ, వజ్రకరూరు, గుంతకల్, విడపనకల్లు మండలాల్లో వేలాది ఎకరాల పంటలు ఎండిపోతున్నాయని అసహనం వ్యక్తం చేశారు.తమది రైతు ప్రభుత్వమని చెప్పుకునే సీఎం జగన్ కాలువ క్రింద పొలాలు ఎందుతుంటే ఏం చేస్తున్నాడని సూటిగా ప్రశ్నించారు. హంద్రీ నీవా నీటి సరఫరా ఆగిపోయి రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సుజల స్రవంతి అధికారులు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.12 రోజులుగా నీరు ఇవ్వకపోవడంతో రైతులకు కోట్ల రూపాయల నష్టం జరుగుతోందని సంబంధిత అధికారులు యోచించాలన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం హంద్రీ నీవా ప్రాజెక్టు కు సంబందించి విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడంతోనే రైతులకు ఇలాంటి దుర్భర పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం జలాశయంలో 228 టిఎంసి ల నీరు నిల్వ ఉన్నా వాటిని తరలించే అవకాశం లేకుండా పోయిందన్నారు.రాష్ట్రంలో మోసపూరిత ప్రభుత్వం రాజ్యమేలుతోందని రైతుల పొట్టలు కొడుతున్నారని మండిపడ్డారు.హంద్రీ నీవా నీటిని పూర్తి స్థాయిలో విడుదల చేయాలని లేనిపక్షంలో ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిర్బంధం చేస్తానని సంబంధిత కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.అనంతరం హంద్రీ నీవా సుజల స్రవంతి చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందజేశారు.స్పందించిన చీఫ్ ఇంజినీర్ మాట్లాడుతూ హంద్రీ నీవా నీటిని పంపుల ద్వారా కాలువకు విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలపడంతో సీపీఐ, రైతు సంఘం నాయకులు ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యాదవ్, సీపీఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామక్రిష్ణ, శింగనమలనియోజకవర్గ కార్యదర్శి,నారాయణస్వామినాయకులు వెంకటనారాయణ, చలపతి,మద్రిస్వామి,నాగరాజునాయక్,నరేష్ , ధను,రాము, రామాంజినేయులు,రాజు,బాషా,వెంకట్ పాల్గొన్నారు.

గుంతకల్లు : హంద్రీనీవా కాలువ విద్యుత్ బకాయిలు చెల్లించి నీటిని విడుదల చేయాలని సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమలోని రైతులు ఆంధ్రుని కాలువను నమ్ముకుని పంటలు సాగు చేసుకుంటున్నారు. ఇటువంటి సమయంలో మీలియాల పంపింగ్ హౌస్ నుండి గత 40 రోజులుగా విద్యుత్ బిల్లు 2 వేల 343 కోట్ల బకాయి చెల్లించ నందున హంద్రీనీవా కాలువ నీటిని నిలుపుదల చేశారని అన్నారు.రాయలసీమ రైతులకు గుండెకాయ లాంటి హాంద్రినివ కాలువ నీరును ఒక్కసారిగా నిలిపివేయడంతో రైతులు సాగు చేసిన పంటలు నష్టాల పాలయ్యే పరిస్థితి ఏర్పడుతుందని తక్షణం ఉన్నత అధికారులు స్పందించి రైతుల పరిస్థితులను గ్రహించి బకాయిని చెల్లించి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి , సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, ప్రజానాట్యమండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిసి కుళ్లాయప్ప,రైతు సంఘం నాయకులు ఉమ్మర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: టీడీపీ లీగల్ సెల్ ప్రతినిధి, పులితిమ్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన లాయర్ రామాంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన్ను మంగళవారం టీడీపీ నియోజకవర్గ బాద్యుడు ఉమా మహేశ్వర నాయుడు పరామర్శించారు. కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 75 వేల రూపాయలుఆర్థిక సాయం అందించి కార్యకర్త కుటుంబానికి అన్ని విధాలా ఎల్లా వేళలా అండగా ఉంటుందని ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు, మరియు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి తలారి సత్యప్ప, సీనియర్ నాయకుడు కిష్టప్ప, కామక్కపల్లి నాగరాజు, ఐటీడీపీ నాయకుడు మంజు, వై.హనుమంతరాయుడు, పాల్గొన్నారు.

ఎన్నికలు ఎంతో దూరం లేవు.. అలసత్వం వీడండి

విభేదాలు పక్కనపెట్టి ఐక్యంగా పనిచేద్దాం

వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఎంతో అవసరం

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయండి

రూరల్ మండల నాయకులతో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: సార్వత్రిక ఎన్నికలకి ఇక ఎన్నో రోజులు లేవు.. సమయం దగ్గర పడుతోంది.. ఇకనుంచి నాయకులు అలసత్వం వీడి జనంలోకి విస్తృతంగా వెళ్లాలని మాజీ మంత్రి పరిటాల సునీత తెలుగుదేశం పార్టీ నాయకులకు సూచించారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని అనంతపురం రూరల్ మండల నాయకులతో మంగళవారం పరిటాల సునీత తన స్వగృహంలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ కీలక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియ పురోగతిపై సునీత ఆరా తీశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డి గెలుపు కోసం మనమందరం కష్టపడి పని చేయాల్సి ఉంటుందని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఓటర్ నమోదుపై యొక్క దృష్టి సారించాలని చెప్పారు మరోవైపు సార్వత్రిక ఎన్నికలకు కూడా ఎక్కువ సమయం లేదని మనం ఇప్పటి నుంచే జనంలోకి విస్తృతంగా వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి నాయకులంతా సమిష్టిగా కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. రానున్న ఒకటిన్నర సంవత్సరకాలం మనకి చాలా కీలకమైనదని అది అందరూ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ఓటరు నమోదు ప్రక్రియలో నకిలీ ఓట్లు అలాగే టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపు మీద ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ఎవరైనా ఓటర్లు తొలగించి ఉంటే.. అధికారుల దృష్టికి తీసుకెళ్లి మళ్లీ నమోదు చేయించాల్సిన బాధ్యత కూడా మనమే తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో మన ఏజెంట్లు పక్కాగా రికార్డులు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ ఎన్నికల్లో టిడిపి గెలుపు చాలా కీలకమని పరిటాల సునీత అభిప్రాయపడ్డారు.

పాఠశాల ప్రాంగణంలో శవం పూడ్చివేత

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కుందుర్పి మండలం ఎర్రగుంట గ్రామంలో ప్రభుత్వ హై స్కూల్ ప్రాంగణంలో ఓ శవాన్ని ఆదివారం పూడ్చిపెట్టారు. దీంతో విద్యార్థులు మంగళవారం ఆందోళనకు దిగారు. పాఠశాల ఆవరణంలోని స్థలాన్ని ఇదే మండలం బండమీద చెందిన వ్యక్తి అక్రమంగా ఆన్లైన్ చేయించుకున్నారని రికార్డులు సృష్టించి స్థలాన్ని కాజేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెండు రోజుల కిందట పాఠశాల ఆవరణంలో తన భార్య శవాన్ని నాగరాజు అనే వ్యక్తి పూడ్చి పెట్టడంతో విద్యార్థులు ,గ్రామస్తులు ఆందోళనకు దిగారు. కొందరు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో పాఠశాల ఆవరణాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని దీన్ని కలెక్టర్ చొరవ తీసుకొని రద్దుచేసి పాఠశాల ప్రాంగణంలో పూడ్చిన శవాన్ని మరో చోటకు తరలించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. తాము పాఠశాలకు వెళ్లాలంటే పక్కనే ఉన్న శవం చూసి భయాందోళనలకు గురవు తున్నామని వాపోతున్నారు. వీరికి తల్లిదండ్రులు , గ్రామస్థులు కూడా సంఘీభావం తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి నిరసన తెలిపారు. మండల రెవెన్యూ అధికారులు విద్యాశాఖ అధికా రులు కలెక్టర్ చొరవ తీసుకొని సరైన ఆదేశాలు ఇచ్చి తమకు న్యాయం చేయాలని విద్యార్థులు వేడుకుంటున్నారు.

విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర- జేఎన్టీయూ : జెఎన్టియుఏ ఇంజినీరింగ్ కళాశాలలో అక్టోబర్ నెలలో ఫాక్ట్ సెట్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ నియామకాలు లో కంప్యూటర్ సైన్సు, ఇంజినీరింగ్ , ఎలాక్ట్రినిక్,కమ్యునికేషన్ ఇంజినీరింగ్ విద్యార్థులు 9 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. సుజాత తెలిపారు.. వీరికి వార్షిక వేతనంగా 10 లక్షలు రూపాయలు ఉంటుందని అన్నారు. ఎంపికైన విద్యార్థులను ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన , రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్ , రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ , కళాశాల ప్రిన్సిపాల్ , ఐ ఆర్ పి డైరెక్టర్ ఆచార్య యస్. వసుంధర , వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య భవాని , , కంప్యూటర్ సైన్సు విభాగాధిపతి ఆచార్య మాధవి , కళాశాల ప్రాంగణ నియామకాల అధికారి డాక్టర్ జె. శ్రీనివాసులు అభినందించారు.

ముగిసిన మాజీ ఎంపీపీ అంత్యక్రియలు

విశాలాంధ్ర-యాడికి: మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులైన మాజీ ఎంపీపీ బాలాజీ చంద్రశేఖర్ చౌదరి అలియాస్ కమ్మ బాబు సోమవారం హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. జెసి ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్ చౌదరి, కాల్వ శ్రీనివాసులు, పార్థసారథి, పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, పేరం నాగిరెడ్డి, యాడికి మండల నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, రంగయ్య, కులశేఖర్, నాగమణి రెడ్డి, దడియాల ఆది, లక్ష్మణ్, చరణ్, మదమంచి శివ, నగరూరు నరసింహులు తదితరులు నివాళులర్పించారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: అర్హులైన అనేకమంది విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం విద్య దీవెన, ఫీజు రియంబర్స్మెంట్ మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ మంగళవారం ఉరవకొండ తాహసిల్దార్ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు భరత్,చిరంజీవి మాట్లాడుతూ అనేకమంది అర్హులైన విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యకు సంబంధించిన సంక్షేమ పథకాలు అందడం లేదని, అనేక నిబంధనలను పెట్టి అర్హులైన విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం డిప్యూటీ తాహసిల్దార్ గురు ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు అశోక్ కుమార్,సుమంత్ లెనిన్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు: రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన, స్కాలర్షిప్ ను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నియోజవర్గం అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్, వేణుగోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం గుంతకల్లు ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన, స్కాలర్షిప్లను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజవర్గం ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్ కుమార్, పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్, పట్టణ సహాయ కార్యదర్శి రాజకుమార్, పట్టణ నాయకులు బన్నీ, శివ, మధు, మోహన్ ,రాజేష్, షేక్షావలి, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

In the court of the Hon'ble District Judge. Anantapuramu
I.A.NO: 1439/2022 in A.S. NO: Nil /2022

Between:
Manda Lalitha ...**Appellant**
and
Manda Sanjeeva Naidu and others ...**Respondants**

Notice to Respondant No: 1, 4, 6 and 7
R1 Manda Sanjeeva Naidu S/o Manda Sanjeeva Rayudu @ Manda Chinna Sanjeeva Rayudu R/at Ganganapalli village Narpala Mandal. Anantapur Dist.
R4 Manda Lakshmi Kantha w/o Challa vijayakumar R/at D/No: 13/496-A, Ramachandranagar, Aantapuramu
R6 Manda Ram Mohan Chowdary s/o Manda Sanjeeva Rayudu @ Manda Chinna Sanjeeva Rayudu R/at Gangana palli(v) Narpala Mandal, Anantapur Dist
R7 Manda Achamma w/o Manda Sanjeeva Rayudu @ Manda Chinna Sanjeeva Rayudu R/at Ganganapalli (v) Narpala Mandal Anantapur Dist

పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తం 09-11-2022వ తేదిన 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారాగానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

B. Vijayakumar, B. Sri Hari, Advocates, Anantapuram

In the court of the Senior Civil Judge. Dharmavaram
I. P. NO: 20/2021

Between
A. Krishnam Raju ...**Petitioner**
and
G. Pothalaiah and others ...**Respondents**

Notice to Respondant NO: 2, 3 and 4
R2 Eramma, Residing at D/No: 26-A-615, Ys Colony Dharmavaram
R3 M. Obilesu slo Maddilety, Residing at D/NO: 3-1-23, Teachers Colony, Bathalapalli village and Mandal.
R4 N. Ramesh slo Narayana Swamy R/at D/No:28-1084-1-1, Lakshmi Nagar, Dharmavaram, Satyasai Dist.

పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తం 22-11-2022వ తేదిన 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారాగానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

C. Krishnaiah, M.P. Subba Rao, D. Abdul Sab. Advocates. Dharmavaram

In the court of the Hon'ble (MACT) Prl.District Judge, Ananthapuramu
M.V.O.P.No: 138/2022

Between:
Sake Pedda Ganganna ... **petitioner**
And
Patan Shasavali and others ...Respondents

Notice to Respondent No:3
Mr. Amolik Rozer # 12-8-423/11/A/2, Mettuguda, Tarnak, Secunderabad, Rangareddy, Telangana State.

Where as the petitioners has filed a claim petition against you and the same is posted 28-11-2022 for your appearance you are hereby directed to appear before the hon'ble court either in person or through an advocate duly instructed on 28-11-2022 at 10:30 A.M. failing which the matter will be heard and decided exparte.

(By order of the court)

D. Shafiulla, B.Narayanappa Advocates Ananthapuramu.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు,బుధవారం 02, నవంబర్ 2022

చిత్త శుద్ధితో సచివాలయ ఉద్యోగులు తమ విధులను నిర్వర్తించాలి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సచివాలయ వ్యవస్థలో విధులు నిర్వర్తించే ఉద్యోగులందరూ కూడా చిత్తశుద్ధితో తమ విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆకస్మిక తనిఖీల్లో భాగంగా గొట్లూరు సచివాలయం 1, మండల పరిధిలోని పోతుల నాగేపల్లి లో గల సచివాలయం, పట్టణంలోని సంజయ్ నగర్ లో గల 8వ వార్డు సచివాలయం, అదేవిధంగా సంజయ్ నగర్ లో గల 17వ వార్డు ప్రభుత్వ చౌక ధాన్యపు డిపో ,లను ఆకస్మిక తనిఖీగా నిర్వహించారు. తదుపరి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంటి వద్దకే బియ్యం అన్న పథకంలో భాగంగా అక్కడే ఉన్న వాహనాన్ని కూడా వారు తనిఖీ చేసి పేదలకు బియ్యం ఏ పద్ధతిలో ఇస్తున్నారు అనే విషయాన్ని నేరుగా తనిఖీ చేశారు. తహసిల్దార్ నీలకంఠారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఇన్చార్జ్ ఎంపీడీవో మమతా దేవి,వీఆర్వో లు నజీర్ ఖాన్, వెంకటా చలపతి, శివరాం, స్టోర్ డీలర్ రాష్ట్ర నాయకుడు వరంధామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,విద్య,వసతి దీవెన ఎక్కడ..?

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విద్యా దీవెన వసతి దీవెన వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు కళాశాలల ఎదుట ఆందోళన బాటపట్టారు.ఆక్రమంలోనే జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళ వారం జిల్లా కేంద్రంలోని పెన్నార్ భవన్,ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ డిడి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ నాయకులు ఎస్సీ వెల్ఫేర్ డిడి విశ్వ మోహన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయిస్వామి, చిరంజీవి సంయుక్తంగా మాట్లాడుతూ జిల్లాలో ఫీజు రీయింబర్స్మెంట్ విద్యా దీవెన వసతి దీవెన విడుదల కాకపోవంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం కళాశాలకు వెళ్తే ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు రాలేదని విద్యార్థులు డబ్బులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని కళాశాల యాజమాన్యులు విద్యార్థులకు హుకుం జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులు కళాశాలలో చేరే సమయంలో సర్టిఫికెట్లు సబ్మిట్ చేస్తే చాలని ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదంటూ నమ్మబలికిన యాజమాన్యాలు నేడు మాట తప్పాయని విమర్శించారు.ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తుందని వాటి ద్వారా విద్యార్థుల చదువు పూర్తి అవుతుందని విద్యార్థులను మభ్య పెట్టారని చెప్పుకొచ్చారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విద్యా, వసతి దీవెన విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య,ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమామహేష్, నాయకులు వంశి,ఆనంద్,చిన్న,వంశి,కార్తీక్,సాయి,సిద్ధు,హనీష్,నాయక్ పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించండి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం : తనకల్లు మండల పరిధిలోని సోమే నాయక్ తండా గ్రామస్తులు సిపిఐ నాయకులతో కలిసి మాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని తాసిల్దార్ మధు నాయక్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మట్టి రోడ్డు ఉండేదని ఈ రోడ్డు ద్వారా దాదాపు 20 గ్రాములకు రాకపోగలు సాగిస్తారని, ఇక్కడి నుండి తవలం గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం కల్పిస్తే ఎన్నో ఇబ్బందులు తీరుతాయన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కనీసం ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో 108 వాహనం కూడా మా గ్రామాలకు రాదన్నారు. రోడ్డుకి ఇరువైపులా కంపచెట్లు పెరిగిపోయి రోడ్డంతా గుంతలు పడి చాలా అధ్వానంగా ఉందని, ఇలాంటి రోడ్డు దుస్థితిని పాలకులు అర్థం చేసుకొని తక్షణమే స్పందించి సమస్యను తీర్చాలన్నారు. గిరిజన తండా వాసులను ఓటు బ్యాంకు గానే వాడుకుంటు న్నారని,తండాల్లో పేరుకుపోయిన సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డప్ప, రైతు సంఘం కార్యదర్శి ఇక్బాల్, సహాయ కార్యదర్శి కరీముల్లా, రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: స్వాతంత్ర సమరయోధుల జాతీయ నాయకు లను స్ఫూర్తిగా తీసుకోవాలని రైల్వే జి ఆర్ పి ఆర్ పి ఎఫ్ సి ఐ లు పేర్కొన్నా రు.పట్టణంలోని రైల్వే ఆర్పిఎఫ్, రైల్వే జీఆర్పి పోలీస్ శాఖలు సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన పురస్కరించుకొని,కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగం గా వీరు పట్టణంలో పలు వీధుల గుండా ర్యాలీని నిర్వహించారు. రైల్వే స్టేషన్ మేనేజర్ నరసింహ నాయుడు, జి ఆర్ పి.. సి ఐ.. నాగరాజు ఆర్ పి ఎఫ్.. సీఐ బోయ కుమారులు మాట్లాడుతూ ఐక్యత, సమగ్రత, రక్షణ గురించి ప్రజ లకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-పరిగి : మండల స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలు పొందిన విజేతలకు పెనుగొండ డివిజనల్ స్థాయిలో గోరంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అండర్17, అండర్14 విద్యార్థులకు 31- 10-22వ తేదీన ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలందు కోడిగిన హళ్లి గురుకుల ప్రతిభ పాఠశాల నుండి 48 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 44 మంది ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్వీ మురళీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. 44 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవడంలో ఎంతో కృషిచేసిన పి ఈ టి లు షబానా భాను, రాఘవేంద్ర లను ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

మృతునికి నివాళులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని కోనాపురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త జయశంకర్ రెడ్డి తండ్రి సోమిరెడ్డి(80) సంవత్సరాలు అనారోగ్యంతో చనిపోగా ఆయన భౌతిక కాయనికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త శేఖప్ప ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకొంటు ఉండగా ఇంటికి వెళ్లి పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఆమెతో పాటుగా నారాయణ స్వామి ప్రసాద్, గంగయ్య, వేణుగోపాల్, క్రిష్టప్ప, సుబ్బి, మూర్తి,కొల్లప్ప వెంకటేష్, హరి,మరియు ఇతరులు నాయకులు పాల్గొన్నారు.

పంట నమోదు వివరాలను సరిచూసుకోండి

విశాలాంధ్ర-యాడికి: మండలంలో ఉన్న 11 రైతు భరోసా కేంద్రాలలో ఈ ఖరీఫ్ సీజన్లో వేసిన పంటలకు పంట నమోదు చేయడం జరిగిందని, జాబితాను గ్రామ సచివాలయంలోను, రైతు భరోసా కేంద్రాలలోను సామాజిక తనిఖీ కోసం పంట నమోదు జాబితాను ఉంచడం జరిగిందని, రైతులందరూ తమ వివరాలు సరిచూసుకోవాలని ఏఓ మహబూబ్ భాష మంగళవారం సూచించారు. అదేవిదంగా ఈ బుధ,గురు వారాలలో అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఈ విషయంపై గ్రామసభ నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఇంటింటా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర- బత్తలపల్లి: పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఇంటింటా సాగింది. మంగళవారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో సాయి మనోహర్ పేర్కొన్నాడు. మండల వ్యాప్తంగా 6060 మంది లబ్ధిదారులు ఉండగా 90 శాతం పూర్తి చేసినట్లు వివరించారు. మిగిలిన 10 శాతం కూడా బుధవారం పంపిణీ చేస్తామని వివరించారు. అర్హులందరికీ కూడా పంపిణీ చేయడమే లక్ష్యమని పేర్కొన్నాడు.

క్రీడా పోటీలలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని గుట్టురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గత నెల 29.10.2022 మరియు 31 గోరంట్ల బాలుర పాఠశాల నందు పెనుకొండ నియోజకవర్గ స్థాయి పోటీలు జరిగినాయి. ఇందులో గుట్టూరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఎనిమిది మంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పి.డి కృష్ణవేణి తెలియజేశారు. వారిలో అండర్ 17 షాట్ పుట్ నందు కీర్తన మొదటి స్థానము. అండర్ 17 త్రో బాల్ పాఠశాల పోటీలలో ఉషశ్రీ మరియు అండర్ 14 త్రోబాల్లో శ్రావ్య రెడ్డి ,దివ్య సాయి ,మౌనిక,సంతోష్ కుమార్ ఎంపికయ్యారు.అండర్ 17 వాలీబాల్ పోటీలలో డి భార్గవ,అండర్ 14 వాలీబాల్ పోటీలలో పవన్ కుమార్ ఎంపికయ్యారు. వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావుఉపాధ్యాయులు అభినందించారు.

గ్రామీణ ప్రాంత ఆటోలకు స్టాండ్ సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ కార్యాలయం ఎదుట మంగళవారం సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీ రాముల నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పెనుకొండకు వచ్చు ఆటోలకు ఆటో స్టాండ్ సౌకర్యం కల్పించాలని కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్మన్ కి ఎన్నిసార్లు విన్నవించిన ఆటో కార్మికుల పట్ల అలసత్వం వహిస్తున్నందున నగర పంచాయతీ కార్యా లయం ఎదుట తమ నిరసనను తెలియజేశారు. కార్మికులను ఉద్దేశించి సిపిఐ డివిజన్ కార్యదర్శి, శ్రీరాములు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలైన గుట్టురు మునుమడుగు అమ్మవారి పల్లి, దుద్దేబండ వెంకటగిరి పాలెం, గొల్లపల్లి,శెట్టిపల్లి,రాంపురం,కొండపల్లి,అడదాకులపల్లి,కోనాపురం, కొండా పురం ఆటోలకు ఆటో స్టాండ్ లేక రోడ్డుమీద ఆటోలు పెడితే పోలీసులు ట్రాఫిక్ సమస్యగా భావించి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని,కావున వెంటనే ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు బస్సులేని గ్రామాలకు మరియు విపత్కర సమయాలలో సేవాభా వాన్ని చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో రాత్రివేళల గర్భవతులకు, గాని ముసలి వాళ్లను,అనారోగ్యానికి గురైన వారిని,రైతులకు,ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నందున ఆటో కార్మికులను గౌరప్రదంగా చూడుటకు వారికి ఇబ్బంది కలగకుండా ఆటో స్టాండ్ సౌకర్యము కల్పిం చాలని, నగర పంచాయతీ కార్యాలయం ఎదుట నినాదాలు చేశారు. నగర పంచాయతీ కమిషనర్ అందుబాటులో లేనందున ఫోన్లో సంప్రదించి సమస్యను పరిష్కరించేటప్పుడు కృషి చేస్తానని కమిషనర్ శ్రీరాములకు తెలుపగా మీరు వినతి పత్రం ఇవ్వాలని తెలిపారు. కార్మికులందరూ తమ యొక్క సమస్యను తెలియజేస్తూ వినతి పత్రాన్ని నగర పంచాయతీ కార్యాలయం నందు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నరసింహ, పట్టణ కార్యదర్శి వెంకటేశులు, ఏఐటీయూసీ నాయకులకు నరసింహులు, కిష్టప్ప, రాజు, రమేష్ నాయక్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని చిన్నమంతురు గ్రామం నందు మంగళవారం ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ పాల్గొని మొదటగా ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణత్యాగం చేసినటువంటి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే గ్రామంలో వాడవాడల తిరుగు తూ లబ్ధి పొందిన వారి గడప మీద ప్రభుత్వం నుంచి పొందిన లబ్ది వివరిస్తూ అందరిని ఆప్యాయతగా పలకరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగిం చారు. నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇల్లు వైయస్సార్ ఆశీస్సులతో జగన్ అన్న ఇస్తున్న ఇంటి స్థలము పట్టాలు గ్రామ పరిధిలో 116 ఇంటి పట్టాలను నివేశ స్థల స్వాధీన ధ్రువీకరణ పత్రాలు, 40 ఇంటి పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. మంగళవారం ఒకటవ తారీకు అయినందున లబ్ధిదారులకు వృద్ధాప్య పెన్షన్లు వికలాంగ పెన్షన్లు ఎమ్మెల్యే సమక్షంలో అందజేశారు. అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేసి రిజిస్టర్లను తనిఖీ చేసి లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో ప్రజలకు న్యాయమైన సేవలు అందించాలని, లబ్ధి పొందని, వారిని గుర్తించి అర్హులైన వారికి ప్రభుత్వము అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించాలని, సచివాలయ ఉద్యోగులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వంలో అర్హత ఉండి లబ్ది పొందకుండా ఉండటానికి వీలులేదని పార్టీలు కుల మతా విభేదాలు లేకుండా అందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామక్క, ఎంపీపీ చంద్రశేఖర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాబర్ట్ విల్సన్, మండల తాహసిల్దార్ అనంత చారి, మండల స్థాయి అధికారులు, వైయస్ఆర్సీపీ నాయకులు తిమ్మయ్య ,రామచంద్రారెడ్డి స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ నారాయణరెడ్డి, ఉజ్జినప్ప, డీలర్ సూరి, మారుతి రెడ్డి, వైశాలి జయశంకర్ రెడ్డి, కొండల రాయుడు,సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన పొట్టి శ్రీరాముల పట్టుదల త్యాగాన్ని మరువలేమని సత్యసా యి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ వందనం స్వీకరించిన కలెక్టర్ పొట్టి శ్రీరాములు తెలుగు తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి స్మరించుకొన్నారు. జాయింట్ కలెక్టర్ చేతన్, ఏ ఎస్ పి రామకృష్ణ ప్రసాద్,ఆర్డీవో భాగ్యరేఖ,డి ఎం హెచ్ ఓ ఎస్ వి కృష్ణారెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ తిప్పేంద్ర నాయక్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొత్తచెరువు : శాఖ గ్రంథాలయంలో రాష్ట్ర అవతరణ వేడుక లను ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళు లర్పించారు. మాట్లాడుతూ చేసి చేసి ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులు అన్నారు.ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవా లన్నారు. భాష పాషా ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు మొహమ్మద్ వెంకట్రామప్ప, ప్రభాకర్, రామాచారి, వెంకటప్ప, బాబయ్య, అటెండర్ మునీరు పాల్గొన్నార్ను

విశాలాంధ్ర-పెనుకొండ: సబ్ కలెక్టర్ కార్యాలయం నందు మంగళవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక సబ్ కలెక్టర్ కార్తీక్ ఐ.ఎ. యస్.అమర జీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సబ్ కలెక్టర్ వారి కార్యాలయపు ప్రాంగణంలో మన జాతీయ జెండాను ఎగరవేశారు. పెనుకొండ మండల తహశీల్దార్ వారి కార్యాలయపు సిబ్బంది, సబ్ కలెక్టర్ వారి కార్యాలయపు పరిపాలన అధికారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గోరంట్ల: నవంబరు ఒకటి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గోరంట్ల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ జబ్బర్ లు పాల్గొన్నారు. అలాగే ఆంధ్ర రాష్ట్రం అవతరణ చెందడానికి ఎన్నో ప్రాణ త్యాగాలు చేసిన త్యాగమూర్తులను స్మరించు కుంటూ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, సూపరింటెంట్ సూర్యనారాయణ,సీనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్ రెడ్డి,వైస్ ఎంపీపీ రామ లక్ష్మమ్మ భర్త సత్యనారాయణ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం ఆవిర్భవించిందని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆవరణలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేయర్ మహమ్మద్ వసీం తోపాటు డిప్యూటీ మేయర్ లు వాసంతి సాహిత్య, కోగటం విజయ్ భాస్కర్ రెడ్డి, కమిషనర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పొట్టి శ్రీరాములు త్యాగం మరువు రానిదని గ్రంథాలయ అధికారిని అంజలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళ వారం ప్రధాన శాఖ గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అంజలితో పాటు సిబ్బంది, పాఠకులు పూలమాలవేసి నివాళులు అర్పిం చారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది శివమ్మ, గంగాధర్, రమణ నాయక్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పొట్టి శ్రీరాములు రాష్ట్ర ప్రజలకు ఆదర్శమని ఆర్యవైశ్య జిల్లా సంఘం అధ్యక్షులు కలవల రామకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కాలేజీ సర్కిల్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్య వైశు ్యలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కలవల మురళీధర్ వైస్ చైర్మన్ పెనుజూరు నాగరాజు, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ భూశెట్టి రామకృష్ణ ,రేపాకుల సురేష్, కాకుమాని విద్యాసాగర్ పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వ సభ్య సమావేశం మండల ఎంపీపీ గొద్దుమరి ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాహసిల్దార్ నాగేంద్ర, మండల స్థాయి అధికారులు సర్వసభ్య సమావేశం నిర్వహింఛారు. మండల పరిధిలోని తాగునీటి సమస్య, విద్యుత్ సమస్య, వ్యవసాయ సంబంధ సమస్యలు, మొదలగు అనేక సమస్యలపై గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిఅధికారులు,ఎంపీటీసీలు,సర్పంచులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పార్టీకి పూర్వవైభం తీసుకొస్తాం

విశాలాంధ్ర-కొత్తచెరువు: తెలుగుదేశం పార్టీకి పూర్వవైభం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మీర్జాపురం గ్రామంలో మంగళవారం ఆయన ప్రకటిం చారు.ఎస్టీ కాలనీలోనే సత్యమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గ్రామంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఆయన పరామ ర్శించారు. టిడిపి కార్యకర్త శబరీష్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.నాగేష్ చిన్న ఓబులేసు అనా రోగ్యంతో ఇటీవలే మృతి చెందారు.వారి కుటుంబాలను కూడా పరామ ర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.పార్టీ పరంగా కూడా అన్ని విధాల ఆదుకుంటామని వారికి సూచించారు.2024 ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని సూచించారు. జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,మండల కన్వీనర్ రామకృష్ణ,టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు,టిడిపి నాయకులు గాజులచంద్రమోహన్,బోయరాజు,అంజన్రెడ్డి,కోడవగానిపల్లిశివ పాల్గొన్నారు.

చెరువులోకి దూసుకెళ్లిన కారు ఒకరు మృతి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల పరిధిలోని మలక వేముల చెరువులోకి మంగళవారం తెల్లవారుజామున అదుపుతప్పి చెరువులోకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. పట్నం పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఓడిసి మండలం గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వీరు, ఆది లక్ష్మమ్మ ఆరోగ్య సమస్యపై కర్నూల్ ఆసుపత్రికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఆది లక్ష్మమ్మ(75)అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి. పట్నం పోలీస్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ

విశాలాంధ్ర-బత్తలపల్లి: జిల్లా పరిషత్ సీఈవో భాస్కర్ రెడ్డి ముస్టూరు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం ఆయన ఆకస్మికంగా సచివాలయానికి చేరుకుని దస్త్రాలు పరిశీలించారు. అనంతరం చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ సంపద కేంద్రాలపై నిర్లక్ష్యం చూప కుండా శ్రద్ధ కనబరిచి ప్రతిరోజు సంపదను సృష్టించాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ గ్రామంలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించి తడి, పొడి చెత్తను వేరు వేరు చేసి సంపద కేంద్రానికి తరలించి ఎరువు తయారు చేయడానికి చేయాలన్నారు. ఆ ఎరువును తక్కువ ధరకే రైతులకు విక్రయించి అండగా నిలవాలన్నారు. రసాయనక ఎరువుల వాడకం వల్ల ఎన్నో అనార్థాలు ఉన్నాయని వీటిపై పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు ఆయన వెంట ఎంపీడీవో సాయిమనోహర్ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

సిఐ పై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: హిందూపురంలోని అడ్వకేట్ కమిషనర్ ఉదయ్, అడ్వకేట్ రకీబ్, కోర్టు క్క ర్కులు, విధి నిర్వహణలో భాగంగా హిందూపురం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్కు వెళ్లగా ,అక్కడ గల సీఐ వారిపై అక్రమంగా కేసులు కట్టి, వారిని అసభ్య పదజాలంతో దూషించడం పట్ల మంగళవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులు డీఎస్పి రమాకాంత్ కు వినతి పత్రాన్ని అందజేశారు.బార్ ఉపాధ్యక్షులు సుబ్బారావు,కార్యదర్శి దస్తగిరి, న్యాయవా దులు కృష్ణయ్య, సుమలత,రాఘవ,అతావుల్లా,గుంటప్ప,గోపికృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత

విశాలాంధ్ర - అగళి: మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామంలో చిక్కన్న కుమారుడు అశ్వ తప్ప ఇటీవల పాముకాటుతో మృతి చెందడంతో భార్య భాగ్యమ్మకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు నగదును మంగళవారం ఎంపీపీ రేణుక కామరాజు,పంచాయతీ సెక్రటరీలు వేణుగోపాల్ ,పద్మావతిలు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ ఇంటిని పోషించే కుటుంబపెద్ద చనిపోవడంతో ఆ కుటుంబం అనాథగా మా రకూడదన్న ఉద్దేశంతో వైఎస్సార్ బీమా పథకాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.మిగతా డబ్బులను నామినీ పేరిట బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ అవుతుందన్నారు.అదేవిధంగా నరసాంబూది గ్రామానికి చెందిన రేణుకమ్మ రిషికేష్ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మడకశిరలోని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి చేతులమీదుగా చెక్కునుఅయన స్వగృహం లో పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరస్వతి వెంకటస్వామి, ఎంపీటీసీ మంజుల సతీష్ వైకాపా నాయకుడు శివన్న లు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో 10 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని 39వ వార్డు రామ్ నగర్ కు చెందిన పది కుటుంబాలు మంగళవారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి స్వగృహంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చిలక మధుసూదన్ రెడ్డి పార్టీ కండువా గప్పి వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కోసం నిరంతరం తాను అందుబాటులో ఉంటానని, ఏ ఆపద వచ్చినా ముందు ఉంటానని హామీ ఇస్తూ, పార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని తెలిపారు. కాశీం వలి, పోతిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, ధర్మవరం రూరల్ మండల కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

చిరకాల మిత్రుడు మృతికి సంతాపం... యాడికి మండలం మాజీ మండల అధ్యక్షుడు బాలాజీ చంద్రశేఖర్ చౌదరి అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం అందుకున్న చిలుకం మధుసూదన్ రెడ్డి వారి ఇంటి ఇంటికి ,వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.